ChimataMusic.com

# శివ శివ అననేలరా..

**చిత్రం: భక్త కన్నప్ప (1976)**

**పాడినవారు: S జానకి**

**గీతరచయిత: C నారాయణ రెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

శివ శివ..

శివ శివ అననేలరా..

శివ శివ అననేలరా..

కౌగిలిలోనే కైలాసమందరా..

కౌగిలిలో.. నే కైలాసమీయగా..

శివ శివ అననేలరా..

**చరణం 1:**

కొందరికేమో జన్మకో శివరాత్రి..

ఈ సుందరికి ప్రతి రాత్రి నవరాత్రి..

కొందరికేమో జన్మకో శివరాత్రి..

ఈ సుందరికి ప్రతి రాత్రి నవరాత్రి..

భక్తులకు బ్రతుకు గడుపగా గడుపగా ముక్తి

భక్తులకు బ్రతుకు గడుపగా గడుపగా ముక్తి

మనబోటి రక్తులకు..

సగమ గమద మనిస మదప..

మనబోటి రక్తులకు..

ఘడియ ఘడియకు ముక్తి..

శివ శివ..

శివ శివ అననేలరా..

కౌగిలిలోనే కైలాసమందరా..

కౌగిలిలో.. నే కైలాసమీయగా..

శివ శివ అననేలరా..

రా.. రా..

## చరణం 2:

టక్కరి మరుని ముక్కడగించెను నాటి ముక్కంటి చూపు..

కాలిన మదనుని మేలుకొలిపెను, నేటి నీ కొంటె చూపు..

టక్కరి మరుని ముక్కడగించెను నాటి ముక్కంటి చూపు..

కాలిన మదనుని మేలుకొలిపెను, నేటి నీ కొంటె చూపు..

సగము మేనిలో మగువను నిలిపిన..

సగము మేనిలో మగువను నిలిపిన.. చంద్రధరుడు ఆ హరుడు..

తనువు తనువు ఈ తరుణి కొసగిన రసికవరుడు ఈ హరుడు..

శివ శివ..

శివ శివ అననేలరా..

కౌగిలిలోనే కైలాసమందరా..

కౌగిలిలో.. నే కైలాసమీయగా..

శివ శివ.. శివ శివ..

శివ శివ అననేలరా..

రా.. రా.. రా